# అర్ధరాత్రి ఆపద వచ్చినా ఆదుకుంటాం..

**పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు అప్పు చేయకూడన్నదే ప్రభుత్వ ఉద్దేశం**
**346 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి**



కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** గతంలో ఆడపిల్లల పెళ్లిళ్లు చేయాలంటే తల్లిదండ్రులు అప్పు చేయాల్సి వచ్చేదని, అంతేకాక ఆరోగ్యం బాగా లేకుంటే ఆస్తులు అమ్ముకొని చూపించుకునే పరిస్థితి ఉండేదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వమే పేద ప్రజల కష్టాలను గమనించి పేదింటి ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద రూ. లక్ష1116 కానుకగా ఇస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మహబూబ్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మహబూబ్‌నగర్ మున్సిపల్, అర్బన్ పరిధిలో 346 మంది లబ్దిదారులకు సుమారు మూడు కోట్ల యాభై ఐదు లక్షల రూపాయలు విలువచేసే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శిల్పారామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతినెల రెండు మూడుసార్లు లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద చెక్కులను పంపిణీ చేస్తున్నామని, ఇచ్చిన ప్రతిసారి 300 నుండి 500ల మందికి చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇవే కాకుండా ఆరోగ్యం బాగాలేని వారికి ఎల్ఓసి రూపంలో, అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నామని, గతంలో ఆరోగ్యం బాగా లేకుంటే వైద్యం చేయించుకునేందుకు ఉన్న ఆస్తులు అమ్ముకుని వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఉండేదని, అంతేకాకుండా పేదవారు వారి ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయాల్సి వస్తే అప్పుడు చేసి పెళ్లి చేసేవారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద లక్ష 1116 ఇవ్వడం జరుగుతున్నదని, అంతేకాకుండా నిరుపేదలకు ఆసరా పెన్షన్లు, వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసిలు ఇస్తున్నామని అన్నారు. శిల్పారామం గతంలో చెత్తకుప్పలా ఉండేదని, అదేవిధంగా ట్యాంక్ బండ్ కాలు మోపటానికి సైతం సందు లేనివిధంగా ఉండేదని, దానిని అత్యంత సుందరంగా తీర్చిదిద్ది శిల్పారామం నిర్మించామని, పట్టణంలో రోడ్లు, పార్కులు అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. పాత కలెక్టరేట్ స్థానంలో గాంధి ఆసుపత్రి లాంటి వెయ్యి పడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నామని, ఇకపై జిల్లా ప్రజలు హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని సౌకర్యాలు ఇక్కడే కల్పిస్తున్నామని, భవిష్యత్తులో తెలంగాణ ప్రజలే కాకుండా రాయచూరు, కర్నూలు వంటి ప్రాంతాల నుండి జిల్లాకు వచ్చేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. రాష్ట్ర గొర్రె కాపరుల సంఘం అధ్యక్షుడు బాలరాజు, జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు శాంతయ్య యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింలు, ముడా అధ్యక్షులు గంజి వెంకన్న, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ అర్బన్ తహసిల్దార్ నాగార్జున్, డిప్యూటి తహసిల్దార్ రాజగోపాల్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయులకు సర్కారు అండ..

- జిల్లా ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ భవానికి నిధులు మంజూరు
- ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్‌బ్యూరో, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్‌లోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్తవ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ భవన నిర్మాణానికి 500గజాల జాగతోపాటు రూ.20 లక్షల నిధులు అంవజేయనున్నట్లు మంత్రి తెలిపారు. కరోనా సమయంలో కూడా ప్రభుత్వం మంచి మనుస్సులో ప్రైవేట్ ఉపాధ్యాయులకు నిత్యావసరాలు అందజేసిందని మంత్రి గుర్తు చేశారు. ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసకెళ్తానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్, సంగీత నాటక అకాడమి మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, మాజీ చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, పీపీ బెక్కెం జనార్దన్, ఇమ్రాన్, సత్యం యాదవ్ పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# అచ్చంపేటలో.. అమీ.. తుమీ..!

**తెలంగాణ రాష్ట్రంలో అచ్చొచ్చిన అచ్చంపేట కోటపై ఏ జెండా ఎగిరితే రాష్ట్రంలో ఆ పార్టీ జెండా అధికారంలోకి వస్తుందనే నానుడిని నిజం చేసేందుకు ఆ పార్టీల నేతలు ప్రజల ప్రసన్నం కోసం తెల్లవారకముందే గ్రామాల్లో పర్యటిస్తూ ప్రాధేయపడుతున్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు ఉమ్మడి రాష్ట్రంలో ఒకే ఒక్కసారి అచ్చొచ్చిన అచ్చంపేటలో టీడీపీ జెండా ఎగురగా, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగింది. కానీ ఇప్పటి వరకు అచ్చంపేట గడ్డపై ఏ జెండా ఎగిరితే ఆ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని నాయకుల ధీమా. గత ఎన్నికల్లో 9,400 పై చిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందిన ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తనదైన శైలిలో పార్టీని బలోపేతం చేసుకునేందుకు కార్యకర్తలతో సమావేశాలను ఏర్పాటు చేసుకుంటూ తన బలాన్ని పెంచుకునేందుకు పావులు కదుపుతున్నారు. డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గత 3సార్లు వరుసగా ఓటమి పాలు చెందడంతో నియోజకవర్గంలో ప్రజల మద్దతు కూడగట్టుకొని ఒక్క అవకాశమిస్తే అచ్చంపేట ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రక్క ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు.**

*అచ్చంపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

- గెలుపే లక్ష్యంగా ఒకరు...
- హ్యాట్రిక్ దిశగా మరోకరు...
- ప్రజల ప్రసన్నం కోసం నేతల ఆరాటం...

**గెలుపే లక్ష్యంగా వంశీకృష్ణ...**

రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాత్ సే హాత్ జోడో యాత్ర కొనసాగిస్తూ పల్లె పల్లెన గడప గడపకు కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌తో ముందుకు సాగుతూ ప్రజలను ప్రసన్నం చేసుకుంటూ అధికార పార్టీ బీఆర్ఎస్ చేపడుతున్న అవినీతి, అక్రమాలను, దౌర్జన్యాలను వివరిస్తూ కాంగ్రెస్‌తోనే సుస్థిరమైన పాలన కొనసాగుతుందని వివరిస్తూ నియోజకవర్గంలో ముందుకు కదులుతున్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందని, దళితులకు 3 ఎకరాల భూమి, దళిత సీఎం, రెండు పడక గదుల నిర్మాణం, కేజీ టూ పీజీ ఉచిత విద్య, నిరుద్యోగ భృతి, ఉద్యోగ కల్పన, కాంట్రాక్ట్ వ్యవస్థను రూపుమాపి పర్మినెంట్ కల్పిస్తామని ఇచ్చిన ఎన్నో హామీలను నేరవేర్చకపోవడంతో ప్రభుత్వం విఫలమైందని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే సుస్థిరమైన పాలన కొనసాగడంతో పాటు ప్రతి పౌరుడికి లబ్ది జరుగుతుందని ముందుకు సాగుతున్నారు. అచ్చంపేట ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్న హామీలు ఏమయ్యాయని పాలక పక్షాన్ని ప్రశ్నిస్తూ ప్రజల మద్దతుతూ ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టి ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎన్ని భయభ్రాంతులకు గురి చేస్తూ నేనున్నాననే భరోసాను కల్పిస్తూ వలస వాదులను అచ్చంపేట గడ్డ నుంచి తరిమివేయాలంటూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ కార్యకర్తలు, ప్రజలతో సమావేశాలను ఏర్పాటు చేసి ముందుకు సాగుతున్నారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన ఈ సారి ప్రజల మమకారంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కృషితో అచ్చంపేట గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసి రాష్ట్రంలో అధికారాన్ని తీసుకొచ్చేందుకు అహర్నిశలు ప్రజల వద్దకు వెళ్తున్నారు.

**హ్యాట్రిక్ దిశగా గువ్వల....**

తెలంగాణ ఉద్యమ నాటి నుంచి నేటి వరకు అచ్చంపేట ప్రాంతాన్ని అంటుబెట్టుకొని ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఉద్యమానికి ఊపిరి పోసి అచ్చంపేట గడ్డపై అనాటి టీఆర్ఎస్ జెండాను ఎగురవేసి రాష్ట్రంలో అధికారం చేపట్టుకొని ప్రజల సమస్యలను పరిష్కరించి చేదోడు వాదోడుగా నిలుస్తూ నియోజకవర్గంలో ముందుకు సాగుతున్నారు. గత ఎన్నికల్లో గెలుపొంది ప్రభుత్వ విఫ్‌గా పదవి పొంది అచ్చంపేట నియోజకవర్గంలో పేద ప్రజలకు ఆరోగ్యాన్ని కాపాడేందుకు గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నేరవేరుస్తూ 100 పడకల ఆసుపత్రిని నిర్మించి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యుల చేతుల మీదుగా



ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ

ప్రారంభించారు. నియోజకవర్గంలోని ప్రతి గుంటకు సాగు నీరు అందించడమే లక్ష్యంగా డీఎల్ఐ, కేఎల్ఐ కాల్వలను నిర్మించి అచ్చంపేట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతుబంధు, రైతు భీమా, రుణమాఫీ, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్‌లను అందిస్తూ ప్రజలతో ఎప్పటికప్పుడు మమేకమై వారి కష్టా సుఖాల్లో పాలు పంచుకుంటూ ముందుకు సాగుతూ అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చూస్తూ ముచ్చటగా మూడోసారి గెలుపొంది హ్యాట్రిక్ సాధించాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ఆరోపణలు చేసిన లెక్క చేయకుండా తనదైన శైలిలో ప్రజా సేవకు నా జీవితం అంకితమంటూ నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఇదే తరుణంలో గత ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజార్టీని సాధించి గెలుపొందాలని కార్యకర్తలు, నాయకులతో సమావేశాలను ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతి పౌరుడికి అందించే విధంగా కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఉమా మహేశ్వర స్వామి – మిగతా2లో..

## టెట్ పరీక్షల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావుండకూడదు: కలెక్టర్ తేజస్‌నందలాల్



అధికారులకు సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** టెట్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్. తేజస్ నంద్‌లాల్ పవర్ సెంటర్ సూపర్వైజర్లకు, డిపార్ట్మెంట్ అధికారులకు ఆదేశాలు, జారీ చేశారు. మంగళవారం ఉదయం టెట్ పరీక్షలు నిర్వహణకు బాధులైన సెంటర్ సూపర్వైజర్లు, జిల్లా అధికారులకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొన్నారు. జిల్లాలో ఉదయం 9:30నుంచి 12:30గంటలవరకు 30 సెంటర్లు మధ్యాహ్నం రెండున్నర నుంచి ఐదుగంటల వరకు 25సెంటర్లలో టెట్ పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వనపర్తి కొత్తకోట లలో టేట్ పరీక్షలు నిర్వహిస్తారు. సెంటర్లో మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేదని పరీక్షకు హాజరయ్యే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష హాల్లోకి అనుమతి – మిగతా2లో..

## సుప్రీంకోర్టు స్టే రావడంతో గద్వాల ఎమ్మెల్యే బీచుపల్లిలో పూజలు..

**ఇటిక్యాల, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** గత నెలలో హైకోర్టు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఎమ్మెల్యే ఎన్నిక చెల్లదంటూ తీర్పునిచ్చింది. హైకోర్టు ఇచ్చినతీర్పుతో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించగా సోమవారం ఢిల్లీలోని సుప్రీంకోర్టు స్టే ఇవ్వడంతో మంగళవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హైదరాబాద్ నుండి బయలుదేరి మండల పరిధిలో గల బీచుపల్లి క్షేత్రంలోని – మిగతా2లో..



ఆలయంలో పూజలు నిర్వహించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

# మక్తల్‌లో ముదిరాజ్‌ల మహాగర్జన..!

**ట్యాంక్‌బండ్ నుంచి చందాపూర్‌కు భారీ ర్యాలీ**
**ముదిరాజ్ నినాదాలతో హోరెత్తిన మక్తల్**
**శ్రీహరికి టికెట్ కేటాయించకపోతే కాంగ్రెస్‌ను బొందపెడదాం**
**రాష్ట్ర ముదిరాజ్ నాయకులు**
**అందె బాబయ్య, ముదిరాజ్, విజయ్ ముదిరాజ్**





మాట్లాడుతున్న రాష్ట్ర ముదిరాజ్ నాయకులు అందె బాబయ్య , విజయ్

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** రాష్ట్రంలో 70 లక్షల ముదిరాజ్ జనాభా ఉన్న అన్ని రంగాల్లో అభివృద్ధి చెందలేదని యాభై నియోజకవర్గాల్లో ఓటుబ్యాంకు ఉన్న తెరాస ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులు స్థానం దక్కలేదని దీనికంతటికి నిరక్షరాస్యతనే కారణమని రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు అందె బాబయ్య లాల్‌పేట, లాలు పెద్దవిజయ్ అన్నారు. మంగళవారం మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని చందాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ ఐక్యవేదికలో జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి విరాట్ సంఘం నాయకులు పెద్ద విజయ్‌కుమార్, అందె బాబయ్య, లాలపేట లల్లు హాజరయ్యారు. అంతకు ముందు మినిట్యాంక్ బండ్ మక్తల్ ప్రధాన రహదారి గుండా చందాపూర్ గ్రామం వరకు దాదాపు 3 వేల బైక్‌లతో దాదాపు వంద కార్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సంఖ్యా బలంగా రాష్ట్రంలో అధిష్టానంతో కొట్లాడి ఎమ్మెల్యే సీట్లు పొందాల్సిన ప్రధాన నాయకులుగా యువ నాయకులు ఉన్న అధికారి తెరాస పార్టీ నుండి ఒక్కరు కూడా టికెట్ సంపాదించలేదని, అందుకు అన్ని కులాల వారిగా ముదిరాజ్‌లు ఐకమత్యంతో పార్టీల రహితంగా రాష్ట్రంలో ముదిరాజ్‌లు పోటీలో ఉంటే ఆయననే గెలిపించే రకంగా కంకణబద్దులౌదామని పలువురు అన్నారు. మక్తల్ నియోజకవర్గంలో దాదాపు 50 వేల పైచిలుకు ఉన్న ముదిరాజ్‌లు ఏకమవలసిన సమయం ఆసన్నమైందని రాజకీయ పార్టీల నాయకులు జెండాలను పక్కనపెట్టి కనీసం ఈ ఎన్నికల్లోనైనా మన కుటుంబానికి చెందిన ముదిరాజ్ బిడ్డను గెలిపించుకుందామని ఇక్కడే కాదు రాష్ట్రంలో ఎక్కడైనా కూడా ముదిరాజ్‌లు ఉన్నారు. ముఖ్యంగా మక్తల్ నియోజకవర్గం నుండి ముదిరాజ్ వాకిటి శ్రీహరి కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ ఆశిస్తున్నారని గత కొన్ని సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని కష్టకాలం నుంచి కాపాడుకుంటూ వచ్చిన ముదిరాజ్ శ్రీహరికి ఖచ్చితంగా టికెట్ కేటాయించాలని లేకుంటే మరొక ఉద్యమానికి ముదిరాజ్‌లు నియోజకవర్గంలో తరలి రావాల్సిన సమయం ఆసన్నమైందని శ్రీహరి టికెట్ కేటాయించకపోతే ఆర్థికంగా ఓటుబ్యాంకు వరంగా రాష్ట్ర ముదిరాజ్ నాయకులు సహకరిస్తామని అవసరమంటే ప్రత్యక్షంగా పాల్గొని గెలుపు కొరకు కృషి చేస్తామని అందెబాబయ్య, పెద్ద విజయ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఋుషికుమార్, వెంకటేష్, శ్రీనివాస్, శ్రీను, చందాపూర్ సొసైటీ సభ్యులు 45 మంది వివిధ మండలాల నుండి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ముదిరాజ్ సంఘం నాయకులు, చాపల సంఘం నాయకులు వేలాదిగా తరలివచ్చారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

## కాంగ్రెస్‌లోకి మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి..

**తన అనుచరులతో కలిసి రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరిక**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌పార్టీ వ్యవహారాలఇన్‌చార్జి మాణిక్ ఠాకూర్, మహబూబ్‌నగర్‌జిల్లా అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని నాంపల్లి వద్ద ఉన్న గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో భారీ ఎత్తున తన అనుచరులతో కలిసి ఆమె పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. పార్టీ చెప్పిన విధంగా ఏ విధులు అప్పజెప్పినా క్రమశిక్షణతో నిర్వర్తిస్తానని సీతాదయాకర్‌రెడ్డి పేర్కొన్నారు.



పార్టీలో చేరుతున్న సీతాదయాకర్‌రెడ్డి

## మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి ...

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** సెప్టెంబర్ 16న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నాగర్‌కర్నూల్ జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులందరు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం ఉదయం ఐడీఓసీ ప్రజావాణి హాల్‌లో జిల్లా ఎస్పీ కె.మనోహర్‌తో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. సెప్టెంబర్ 16న రాష్ట్ర ముఖ్యమంత్రి కొల్లాపూర్‌లోని నార్లపూర్ రిజర్వాయర్ వద్ద పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ప్రారంభోత్సవం చేయనున్నారని, అందులో భాగంగా కంట్రోల్ రూం వద్ద స్విచ్ ఆన్ చేసి ఇంటెక్ వద్ద కృష్ణా నదికి పూజలు చేసి పూలు వదులుతారన్నారు. అనంతరం సింగోటం చౌరస్తా వద్ద భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. వివిధ జిల్లాలు, ప్రాంతాల నుంచి దాదాపు 1.5లక్షల మంది హాజరు కానున్న నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేసి వచ్చే ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఆయా శాఖదారులకు బాధ్యతలు అప్పగించారు. బారికేడింగ్, రోడ్లు, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు, విద్యుత్, ట్రాన్స్‌ఫోర్ట్ బ్యాధతలు అప్పగించారు. ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకొని రావాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.మనోహర్, అదనపు కలెక్టర్ దీపక్‌కుమార్, సీతారామారావు, అడిషనల్ ఎస్పీ భరత్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం..

**- ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** గత తొమ్మిదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తిరగబడదాం-తరిమికొడదాం' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ తెలిపారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మోటార్ లైన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను ఇంటింటికీ తిరిగి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మాత్రమే పథకాలను అమలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యావత్ తెలంగాణలో బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఇటు రాష్ట్రంలో కేసీఆర్ హఠావో తెలంగాణకు బచావో అని, అటు దేశవ్యాప్తంగా మోడీకి హఠావో దేశ్‌కో బచావో పేరిట ఉద్యమాలు చేస్తున్నారని చెప్పారు. అన్ని వర్గాల వారు బీజేపీ ప్రభుత్వం మీద, బీఆర్ఎస్ మీద ప్రజల్లో వ్యతిరేఖత ఉందని, రైతుబంధు పేరుమీద ఎకరాకు 10వేలు ఇచ్చి రూ.50వేల నష్టం చేస్తున్నారని ప్రజలు గుర్తించారని కోరారు. సబ్సిడీలు అన్ని ఎత్తేసి, సబ్ ప్లాన్‌లు, కార్పొరేషన్ నిధులు అన్ని ఎత్తేసి రైతుబంధు పేరిట మోసం చేస్తుందని గమనించాలన్నారు. యువకులు ఉద్యోగాల నోటిఫికేషన్ లేక నానా అవస్థలు పడుతున్నారని సరైన సమయంలో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు వినోద్, సంజీవ్ ముదిరాజ్, ఎన్పీ వెంకటేశ్, రాధాఅమర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్

# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం:ఎమ్మెల్యే ఆల

- దేవరకద్రలో కళ్యాణమండపం నిర్మాణపనులకు శుంకుస్తాపన చేసిన ఎమ్మెల్యే
- వెంకటాయపల్లిలో డబుల్‌రూమ్ ఇళ్ళ నిర్మాణపనుల పరిశీలన
- వెండికిరీటాన్ని అలయ పూజారులకు అందజేత
- దేవరకద్రలో మట్టి వినాయకుల పంపిణి



దేవరకద్రలో కళ్యాణమండపం పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**దేవరకద్ర, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. దేవరకద్రలో శ్రీ ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవస్థానం వద్ద రూ.50లక్షలతో నిర్మించే కళ్యాణమండపం పనులకు మంగళవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. దేవస్థానం చైర్మెన్ డి.శివానంద్ అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే ఆల ప్రసంగించారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం అహర్నిషలు పాటుపడుతుందన్నారు. ఈసందర్భంగా శ్రీఈశ్వర వీరప్పయ్యస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు నిర్వహించారు. దేవస్థానానికి వచ్చిన ఎమ్మెల్యేకు దేవస్థానం చైర్మెన్, పాలకమండలి సభ్యులు, పూజారుల అధ్వర్యంలో దేవాలయం మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు.

**బాధితకుటుంబానికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే..**

దేవరకద్రకు చెందిన శివానికు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన రూ.2.50లక్షల ఎల్ఓసిని మంగళవారం భాదితకుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆల అందజేశారు. మట్టి వినాయక విగ్రహాలను కూడ ఎమ్మెల్యే పంపిణీ చేశారు. దేవరకద్రలో ఇటీవల మృతి చెందిన స్టార్ సత్తి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. దేవరకద్రకు చెందిన సీనియర్ నాయకుడు చిన్నకుర్మన్నను అప్యాయంగా కలసి పలకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్, యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, వైస్ యంపీపీ తుమ్మల సుజాత శేఖర్‌రెడ్డి, దేవస్థానం చైర్మెన్ డి.శివానంద్. వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ విజయ వెంకటేశ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్, నాయకులు కొండ శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మిగారి వెంకటేశ్, మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు, సయ్యద్ గౌస్, కోఆప్షన్ సభ్యుడు ఖదీర్‌పాష, దొబ్బలి అంజనేయులు, బైండ్ల రాములు, కొండ భాస్కర్‌రెడ్డి, మెడికల్‌షాపు రాము, బుచ్చన్న, బీసు శ్రీనివాస్‌రెడ్డి, యూత్ నాయకులు యుగేందర్‌రెడ్డి, చల్మారెడ్డి, జకీ, రాధాకృష్ణ, చిన్న, దేవస్థానం పాలకమండలి సభ్యులు పద్మనాగేశ్, కమ్మరి భిక్షపతి, వాకిటి బాల్‌రాజ్, దొబ్బలి చెన్నయ్య, నాగరా జుస్వామిలతో పాటు మండలంలోని బీఆర్ఎస్‌పార్టీనాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**డబుల్‌రూమ్ ఇళ్ళ పరిశీలించిన ఎమ్మెల్యే ఆల**

దేవరకద్ర మండలం వెంకటాయపల్లిలో మంగళవారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న 65 డబుల్‌రూమ్ ఇళ్ళ సముదాయాన్ని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. అలాగే గ్రామంలోని శ్రీ రంగనాయకస్వామి వారికి గ్రామస్థులు స్వామివారికి తయారుచేయించిన వెండి కిరీటాన్ని దేవస్థానం పూజారులకు ఎమ్మెల్యే ఆల అందజేశారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే ఆలకు గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్, యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, మాజీఅధ్యక్షుడు కెంగూరిశ్రీకాంత్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ విజయ వెంకటేశ్, సర్పంచ్ అంజనేయులు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, పూజరి పరమేశ్వర్, నాయకులు రంగయ్యగౌడ్, మున్నూరు బాల్‌రాజ్, కొండశ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మిగారి వెంకటేశ్, మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు, సయ్యద్‌గౌస్, కోఆప్షన్ సభ్యుడు ఖదీర్ పాష, బాలసాయి, దొబ్బలి అంజనేయులు, కొండ భాస్కంర్‌రెడ్డి, మెడికల్ షాపు రాము, యూత్ నాయకులు యుగేందర్‌రెడ్డి, చల్మా రెడ్డి, జకీ, రాధాకృష్ణ, చిన్న తదతర గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సమ్మెకు ఐఎన్‌టీయూసీ మద్దతు..

**- ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములుయాదవ్**



**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ గత రెండు రోజులుగా చేపట్టిన సమ్మెకు ఐఎన్‌టీయూసీ పూర్తి మద్దతు ఇస్తుందని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములుయాదవ్ తెలిపారు. మంగళ వారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ యన మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు ఇవ్వాలని, వలంటరీ రిటైర్‌మెంట్ తీసుకునే అవకాశం కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలని డిమాం డ్ చేశారు. గత 20 రోజుల ముందే సమ్మె నోటీసు ఇచ్చి చట్టబద్దంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలను అధికారులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. చట్టబద్దంగా సమ్మె చేసేందుకు రాజ్యాంగం హక్కు కల్పించిందని, కేసీఆర్ నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంగన్ వాడీ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు వారికి ఐఎన్‌టీయూసీ మద్దతుగా ఉంటుందన్నారు.

## నేడు దత్తాత్రేయ ఆలయానికి ప్రత్యేక బస్సు

**మహబూబ్‌నగర్‌బ్యూరో, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** అధిక శ్రావణమాసం అమావాస్యను పురస్కరించుకొని కర్ణాటకరాష్ట్రం గుల్బర్గాలోని గానుగాపూర్ దత్తాత్రేయదేవస్థానానికి ప్రత్యేకబస్సు నడుపుతున్నట్లు మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. నేటి(బుధవారం)మధ్యాహ్నం 2గంటలకు మహబూబ్‌నగర్ నుంచి బస్సు బయలుదేరుతుందని, 6గంటల వరకు గుల్బార్గాలోని శనగ బసవేశ్వర దేవస్థానం చేరుకుంటారని అక్కడ దర్శన అనంతరం రాత్రి వరకు గానుగాపూర్ చేరుకుంటారని అక్కడే బస చేసి ఉదయం సంగమ స్నానం చేసి గానుగాపూర్‌లో దేవస్థానంలో పెద్ద హారతి అనంతరం తిరుగు ప్రయాణంలో యానగుందిలోని మాతా మాణికేశ్వరి దేవస్థానం వద్ద దర్శనం అనంతరం సాయంత్రం మహబూబ్‌నగర్‌కు చేరుకుంటారని తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ 7382827102,9985320529 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## విజయభేరి సభను విజయవంతం చేయాలి..

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్**



**పెబ్బేరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** ఈ నెల 17న రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో విజయభేరి బహిరంగ సభకు విజయవంతం చేయాలని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయ్‌వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయభేరి సన్నాహక సమావేశానికి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర కలను సహకారం చేసిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం మన రాష్ట్రానికి విచ్చేస్తున్నారని అన్నారు. అక్కడే సి డబ్ల్యూసి సమావేశం నిర్వహించి ఐదు హామీలను గ్యారంటీగా నెరవేరుస్తామని విజయభేరి వేదికగా తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ప్రకటిస్తారని అన్నారు. ఈ బహిరంగ సభకు ప్రతి బూత్ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే బూతు లెవల్ ఏజెంట్ లకు ఓటర్ లిస్టుల పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడలూ అవసరం..

**మండల స్థాయి పోటీలు ప్రారంభించిన చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్**



**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్12, ప్ర భాతవార్త:** జడ్చర్ల మండల స్థాయి క్రీడోత్స వాల సందర్భంగా జడ్చర్ల మున్సిపల్ పరిధి లోని 12వ వార్డులో సిగ్నల్ గడ్డ వద్ద జెడ్పీ ఉన్నత పాఠశాలలో బాదేపల్లి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాలబాలికలకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈమేరకు జడ్చర్ల మండల అన్ని పాఠశాలలకు చెందిన 14 -17 సంవత్సరాల బాలబాలికలకు నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలను జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడలో శారీరక ధృఢత్వంతోపాటు మానసికంగా ఉల్లాసంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రఘురాంగౌడ్, కోచ్‌లు, పీఈటీలు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో అమీ.. తుమీ..!

**మొదటి పేజీ తరువాయి భాగం..**

లిఫ్ట్ ఇరిగేషన్, చెన్నకేశవస్వామి లిఫ్ట్ ఇరిగేషన్లకు శంకుస్థాపనలు చేసి అమ్రాబాద్ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేసి భీడు భూములను సైతం మాగానిగా మార్చి వ్యవసాయాభివృద్ధికి తోడ్పాటు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న కృషి అచ్చంపేట ప్రాంతం నుంచే మొదలు పెట్టేందుకు ఎమ్మెల్యే గువ్వల కృషి చేస్తున్నారు.

**అచ్చంపేటలో గెలుపు ఎవరికి వరించేనో.!** కాం గ్రెస్, బీఆర్ఎస్ నేతలు రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పెట్టుకొని నేతలు పడుతున్న పాట్లకు వారి సతీమణులు కూడా ప్రజలతో మమేకమై హోరాహోరీగా ప్రచారాలు చేస్తూ తమ పతులను గెలిపించుకొని అసెంబ్లీకి పంపించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ఎన్నికల సమయం ఆసన్నం కాకముందే అచ్చంపేట గడ్డపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల ప్రచారాలు చూస్తుంటే నేడో, రేపో ఎన్నికలు జరుగుతున్నాయా అన్న విధంగా కొనసాగుతున్నాయి. ఒకరిపై ఒకరు దూషించుకుంటూ వైఫల్యాలను ఎండగడుతూ తమ పార్టీ అధికారంలోకి వస్తే అచ్చంపేట ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని ఎక్కడ తగ్గకుండా ఇరువురు బహాటంగానే విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటూ ప్రజల ప్రసన్నం కోసం గల్లీ గల్లీలో తిరుగుతున్నారు. కానీ అచ్చంపేట గడ్డపై ఏ జెండా ఎగురుతుందో, ప్రజల మద్దతు ఏ పార్టీకి దక్కుతుందో, గెలిచిన పార్టీ రాష్ట్రంలో అధికారం చేపడుతుందా.. అచ్చంపేటకే పరిమితమవుతుందా అన్న సంశేయం లేకపోలేదు.

## టెట్ పరీక్షల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావుండకూడదు: కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఇవ్వాలని ఆయన కోరారు. సరైన సమయంలో పరీక్షా కేంద్రాలకు చేరుకున్న వారికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు పరీక్షా కేంద్రాలకు చేరుకున్న వారికి మాత్రమే అవకాశం ఉంటుందని అన్నారు. పరీక్షా కేంద్రాలలో ఇంతవరకు బందోబస్తు ఏర్పాట్లు చేయటానికి పోలీస్ శాఖకు ఆదేశాలు ఇచ్చామని సెంటర్ సూపర్వైజర్లు గమనించాలని సూచించారు. ఓఎంఆర్ షీట్స్ సంబంధించిన అభ్యర్థులకు మాత్రమే అందించాలని కోడ్ నెంబర్ జాగ్రత్తగా పరిశీలించాలని సీటింగ్ ప్లాన్ పరీక్షా కేంద్రం వెలుపల ప్రదర్శించాలని ఆదేశించారు. పరీక్షలు పూర్తయిన తర్వాత క్లోజ్డ్ వెహికల్స్ లో ఓఎంఆర్ షీట్లు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. టెట్ పరీక్షల నిర్వహణలో ప్రత్యక్షంగా పాల్గొనే బాధ్యులైన సెంటర్ సూపర్వైజర్లకు డిపార్ట్మెంట్ అధికారులకు అసిస్టెంట్ కమిష్ నర్ ప్రభుత్వ పరీక్షలు అధికారి జీఎంఎం మధుకర్ జిల్లా విద్యాధికారి నరహరి శిక్షణ తరగతులు నిర్వహించారు.

## సుప్రీంకోర్టు స్టే రావడంతో గద్వాల ఎమ్మెల్యే బీచుపల్లిలో పూజలు..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయానికి గద్వాలకు చెందిన రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, గద్వాల మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీధర్‌గౌడ్, జడ్పీటిసిలు ప్రభాకర్‌రెడ్డి, రాజశేఖర్, ఎంపిపిలు రాజారెడ్డి, ప్రతాప్‌గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అంతేకాక ఇటిక్యాల మండల స్థానిక నాయకులు నారాయణ నాయుడు, ఇతర నాయకులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చి అక్కడినుండి గద్వాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

# జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరణ..!



జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా 2023-24 సంవత్సరానికి నాగర్‌కర్నూల్ జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్‌ను జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మంగళవారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించిన వార్షిక క్రెడిట్ ప్లాన్‌లోని అంచనాలు మొత్తం రూ.5764.61 కోట్లు ఉండనున్నట్లు తెలిపారు. మంగళవారం ఉదయం కలెక్టర్ చాంబర్‌లో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ద్వారా రూపొందించిన వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో గత యేడాది లక్ష్యం కంటే 939.48కోట్లు పెరిగిందని తెలిపారు. ఇందులో ప్రాధాన్యత రంగానికి రూ.5574.86 కోట్లు కేటాయించారు. జిల్లాలో వ్యవసాయం ప్రధాన ఉపాధి కావడంతో రుణ ప్రణాళికలో వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత లభించింది. వ్యవసాయ రంగానికి రూ.4964.80కోట్లు అంటే మొత్తం క్రికెడట్ ప్లాన్‌లో 86.73 శాతం కేటాయించారు. ఇందులో పంట రుణాల క్రింద చేసిన అంచనాలు రూ. 3456.17కోట్లు (గత సంవత్సరం లక్ష్యం కంటే రూ.631.52కోట్ల పెరుగుదల), అగ్రిటర్మ్‌లోన్లు రూ.804.58కోట్లు, అగ్రిమౌలిక సదుపాయాలు రూ.95.35కోట్లు, అగ్రి అనుబంధ కార్యకలాపాలకు రూ. 608.70 కోట్లు కేటాయించడం జరిగగిందని, యం.ఎస్.యం.ఈ సెక్టార్ క్రింద ప్రస్తుత క్రెడిట్ ప్లాన్ అంచనా క్రెడిట్ ప్లాన్ రూ.413.82కోట్లు కేటాయించడం జరిగింది. ఇతర ప్రాధాన్య రంగ రుణాల క్రింద రూ.196.14కోట్లు రుణ లక్ష్యంగా నిర్ధారించారు. వీటిలో విద్యా రుణాల లక్ష్యం రూ.13.60కోట్లు, గృహ రుణాలు రూ.168కోట్లు ఇవ్వనున్నారు. జిల్లాలోని బ్యాంకర్లకు కేటాయించిన బీసీ వంటి గ్రామాల్లో బ్యాంకింగ్ సౌకర్యాలు కల్పించే పనిని పూర్తి చేయాలని, విద్యార్థులతో సహా ప్రతి వ్యక్తి వారికి నచ్చిన బ్యాంకుల్లో ఖాతా ఉండేలా చూడాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు సూచించారు. జిల్లాలోని డిజిటల్ లావాదేవీలు, ఆర్థిక అక్షరాస్యతపై విస్తృత ప్రచారం, తరచుగా శిబిరాలు నిర్వహించాలని సూచించారు. డీఆర్‌డీఏ పీడీ నర్సింగ్‌రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిశోర్, బ్యాంకర్లు తదితరులు ఉన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం...

**- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మోపతయ్య**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మోపతయ్య

**అచ్చంపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్ అప్రజాస్వామికమని అచ్చంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మోపతయ్య అన్నారు. మంగళవారం చారకొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్ధరాత్రి సమయంలో చంద్రబాబునాయుడును అకారణంగా అరెస్ట్ చేయడం అమానుషమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎపీ ప్రభుత్వాన్ని వెంటనే రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి అవినీతి పరులకు కొమ్ము కాస్తూ రాష్ట్ర అభివృద్ధి పనులను గాలికి వదిలేశారని, వైసీపీ పార్టీలోని నేతలందరు నేరస్థులేనని, వారిని సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రోత్సహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నిస్వార్థంగా ప్రజల కోసం 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా పాలన కొనసాగించి ఎన్నో, అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి రాష్ట్ర ప్రజల అభివృద్ధికి కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబునాయుడును అరెస్ట్ చేసి జైలుకు పంపడం కక్ష్య సాధింపు చర్యనేనని, వైసీపీలోని మంత్రులు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తున్నారని, సీఎం జగన్మోహన్‌రెడ్డి నియంత పాలన కొనసాగిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. చంద్రబాబు నాయుడను అరెస్ట్ చేయడంతో ఎపీ రాష్ట్రం అగ్నిగుండగా మారుతోందని, చంద్రబాబునాయుడు అభిమానులు 17 మంది ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి ఏర్పడిందని, ఇవి ఆత్మహత్యలు కాదని, ప్రభుత్వ ఆత్మహత్యలేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని ప్రస్తుతం కొనసాగుతున్న పరిపాలన అస్తవ్యస్తంగా తయారైందని, పరిపాలనను గాలికి వదిలేసి రౌడీయిజం పరిపాలన అవుతుందని, ఇంత జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం నీమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమాభివృద్ధి కోసం పాటు పడే పనులు చేయాలి కానీ వ్యక్తిగత పనులు, దాడులు చేయడం సమంజసం కాదని మండిపడ్డారు. పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించి 35 ఏండ్లు ఉద్యోగంలో ఉండాల్సిన పరిస్థితిని గాలికి వదిలేసి వైసీపీ లీడర్లుగా తయారై టీడీపీ నాయకులను, కార్యకర్తలను హింసలకు గురి చేస్తున్నారన్నారు. సీఐడీ మొత్తం జగన్మోహన్‌రెడ్డి కనుసైగల్లో ఉందని, సీఎం ఆదేశాల మేరకు పనిచేస్తున్నారని, ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబునాయుడు పేరు లేకున్నప్పటికి అప్పటికప్పుడు నమోదు చేసి సభ్యుడుగా చేర్చడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి కక్ష్య సాధింపు చర్యలు ప్రక్కన పెట్టి కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రభుత్వాన్ని తక్షణమే రద్దు చేసి చంద్రబాబునాయుడుపై పెట్టిన కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు వెంకటరమణ, చారకొండ, ఉప్పునుంతల మండలాల అధ్యక్షులు శ్రీనివాస్, కాశన్న, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ అంజయ్య, యాదయ్య, కుమార్, లక్ష్మయ్య, నారయ్య, గెల్వయ్య, లాలయ్య తదితరులు ఉన్నారు.

# అంగన్‌వాడీ టీచర్ల ఉద్యోగ భద్రత కల్పించాలి...

**- పనికి తగిన వేతనం అందించాలి...**
**- డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



సమావేశంలో మాట్లాడుతున్న చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** అంగన్‌వాడీ టీచర్లకు, హెల్ఫర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పనికి తగిన వేతనం అందించాలంటూ డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం అచ్చంపేట పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతు తెలుపుతూ ప్రసంగించారు. 1970 అక్టోబర్ 2న బాలింతలు, గర్భిణీలు, మాత శిశువుల ఆరోగ్యం కోసం ఐసీడీఎస్ ఏర్పాటు చేసి 48 సంవత్సరాలుగా సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు ఉద్యోగ భద్రత చేయకుండా అతి తక్కువ వేతనాలను అందిస్తూ వేధించడమేమిటని ఆయన ప్రశ్నించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేస్తున్నటువంటి పనిభారం ఎక్కువై చాలా మంది మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ పనికి తగిన సమాన వేతనం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ శాఖలో కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు అన్ని విధాల న్యాయం చేసి సమాన వేతనం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అడ్వకేట్ రాజేందర్, పట్టణ అధ్యక్షులు రఘురాం, కౌన్సిలర్ గౌరి శంకర్, కాశన్నయాదవ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా వంశీకృష్ణ జన్మదిన వేడుకలు..



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, డీసీసీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ జన్మదిన సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మున్సిపాలిటి కార్మికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను ఏర్పాటు చేసి సంబురాలు నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు శాలువా, పూలమాలతో సన్మానం నిర్వహించారు. అచ్చంపేట ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటూ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చేందుకు ప్రతి ఒక్కరు వంశీకృష్ణ వెంటే నడుస్తూ రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతూ తమ నాయకుడిని గెలిపించి అచ్చంపేట ప్రాంతాన్ని అభివృద్ధి పర్చేందుకు కృషి చేస్తానని వారు పేర్కొన్నారు. అదే విధంగా వంగూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వంశీకృష్ణ జన్మదినం సందర్భంగా కేక్‌ను కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం ఆయన స్వగృహానికి వెళ్లి శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరవధిక సమ్మె..!!



భూత్పూర్ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ఇతర ఉద్యోగులు

**భూత్పూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** తమను పర్మినెంట్ చేయాలని, కనీసవేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భూత్పూర్ పట్టణ, రూరల్ ప్రాంతాలకు చెందిన దాదాపు వంద మంది అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, ఉద్యోగులు ఈ నెల 11నుంచి స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారానికి రెండో రోజుకు చేరుకుంది. అంగన్‌వాడీలలో పనిచేసే టీచర్లు, హెల్పర్లు, ఉద్యోగులకు కనీస వేతనం రూ.26వేల నెలసరి వేతనం చెల్లించాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, గ్రాట్యుటీ పెంచాలని రాష్ట్రంలో మిగిలిన అన్ని శాఖల ఉద్యోగులతో సమానంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ భూత్పూర్ మండల శాఖ అధ్యక్షురాలు గౌసియాబేగం, ప్రధాన కార్యదర్శి కవిత, ఆర్గనైజింగ్ కార్యదర్శి పుష్పలతతో పాటు కమిటీ సభ్యులు కళావతి, రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. రెండో రోజు సమ్మెకు కాంగ్రెస్ నేతలు మహ్మద్ సాధిక్, నర్సింహ్మారెడ్డి, గోవర్ధన్‌గౌడ్ తదితరులు మద్దతు పలికారు.

## నేడు అచ్చంపేటకు ఈటెల రాజేందర్ రాక..

**అచ్చంపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలోని చంద్రాగార్డెన్‌లో నిర్వహించే బీజేపీ బూత్ మేళా కార్యక్రమానికి బీజేపీ ఎమ్మెల్యే, ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ రానున్నట్లు బీజేపీ నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్‌భీమా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని అన్ని బూత్ స్థాయి బీజేపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని ఆయన సూచించారు.

## ఇంటింటి ప్రచారంలో కొండ ప్రశాంత్‌రెడ్డి..




**దేవరకద్ర, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లో మంగళవారం జరిగిన కాంగ్రెస్ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో దేవరకద్రకు చెందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మె ల్యే సంపత్‌కుమార్ అధ్వ ర్యంలో తిరగబడదాం. తరిమికొడదాం.. కార్యక్రమంలో బాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాదిగట్ల నరేశ్‌చారి, సంజీవ్‌ముదిరాజ్, వినోద్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మెన్ రాధాఅమర్, యంపీ వెంకటేశ్, లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నట్లు కొండ ప్రశాంత్‌రెడ్డి తెలిపారు.

## ద మిషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం నాగర్‌కర్నూల్ ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం ద మిషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ద మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్, జిల్లా ఎస్పీ మనోహర్, ఎక్సైజ్ శాఖ అధికారులు దత్త రాజ్ గౌడ్, షేక్ ఫయాసుద్దీన్‌లు ఉదయం 10 గంటలకు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. యువతీ, యువకులు అధిక సంఖ్యలో రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత...



**వెల్దండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** మండలంలోని భైరాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న పెద్దమ్మ దేవాల య నిర్మాణానికి గ్రామానికి చెందిన మెండే రమేష్ రూ. 30వేలు, జగన్ రూ.15వేలు నిర్మాణ కమిటీ సభ్యుల కు విరాళం అందించారు. కార్యక్రమంలో మల్లే ష్‌యా దవ్, వెంకటేష్‌యాదవ్, శ్రీ నుయాదవ్, లక్ష్మన్ యాదవ్, రాములు తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి...

**రిలే నిరాహార దీక్షలు చేపట్టిన అంగన్‌వాడీ కార్యకర్తలు**

**వెల్దండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** అంగన్‌వాడీల న్యాయపరమైన కోరికలను ప్రభుత్వం వెంటనే నేరవేర్చాలని అంగన్‌వాడీ మండల అధ్యక్షురాలు మాసమ్మ, సీఐటీయూ ఆంజనేయులు అన్నారు. వెల్దండ మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ, ఏఐటీసీ పిలుపుమేరకు మం గళవారం అంగన్‌వాడీ సిబ్బంది, ఆయాలు రీలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం రూ.24వేలతో పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రతసౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పుప్రకారం అంగన్‌వాడీలకు గ్యాడ్యూటీ చెల్లించి రిటైర్డు బెనిఫిట్స్, టీచర్లకు, హెల్ఫర్లకు సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మేర్లిన్, రాములమ్మ, ఊర్మిళ, శివలీల, మల్లమ్మ, విజయలక్ష్మి, జ్యోతి, లక్ష్మమ్మ, ఆయాలు శారద, పద్మ, సాలమ్మ, సంతోష తదితరులు ఉన్నారు.



# టెట్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** ఈ నెల 15న నిర్వహించే టెట్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఐ.డి.ఓ.సి ప్రజావాణి హాల్‌లో జిల్లా విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టెట్ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై నిర్వహించిన సమన్వయ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టెట్ పరీక్షలను అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందిగా నిర్వహించాలన్నాడు. ఈ పరీక్షలు 15వ తేదీ ఉదయం 9 నుంచి 12 వరకు మొదటి పరీక్ష, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 2వ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో మొత్తం 15007 మంది అభ్యర్థులు టెట్ పరీక్ష రాయనున్నారు. ఉదయం 8539 మంది విద్యార్థులు, మధ్యాహ్నం 6468 మంది పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లాలో ఉదయం 36 సెంటర్లు, మధ్యాహ్నం 28 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్షకు అభ్యర్థులు అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలని, అభ్యర్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లు తీసుకొని రావద్దని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా హాల్ టికెట్‌లు డౌన్‌లోడ్‌లు చేసుకున్నప్పుడు ఫోటో లేకుండా హాల్ టికెట్ డౌన్‌లోడ్ అయితే ఫోటో అతికించి గెజిటెడ్ అధికారితో సంతకం చేయించుకొని రావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు గేటు దగ్గర పకడ్బందిగా చెకింగ్ నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షల భద్రత కోసం పోలీస్ శాఖ బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షలు సజావుగా నిర్వహించే విధంగా ఇన్విజిలేటర్లకు, ఇతర సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ సమన్వయ సమావేశంలో అదనపు కలెక్టర్ దీపక్‌కుమార్, సీతారామారావు, జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## యాదవ సోదరుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

◆కార్పొరేషన్ ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజ్



మాట్లాడుతున్న కార్పొరేషన్ ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజు

**కోయిల్‌కొండ, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని యాదవ సోదరులు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల సొసైటీ కార్పోరేషన్ ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని చిన్నలింగాల్‌చేడ్ గ్రామంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన రెండవ విడతలో గొర్రెల పంపిణీ చేసిన లబ్దిదారులను కలిసి గొర్రెలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ సోదరులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పథకానికి శ్రీకారం చుట్టి ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్రప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలను యాదవులు అమ్ముకుండా పెంచుకొని ఉపాధి పొందాలన్నారు. గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రతిపక్ష పార్టీలు అవగాహన లేక అవహేళన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు దేశంలో మరెక్కడ లేవన్నారు. తెలంగాణ ప్రజలకు గొప్ప సీఎం దొరకడం అదృష్టంగా భావించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గొర్రె, మేకల సొసైటీ ఛైర్మన్ శాంతయ్య యాదవ్, వైస్ ఛైర్మన్ రాములు యాదవ్, సర్పంచ్ కిష్టయ్య, ఎడి వెంకటేశ్వర్లు, మండల పశువైద్యశాఖ అధికారి డా. రేవంత్, అధ్యక్షుడు గోపాలకృష్ణ, సంఘం అధ్యక్షుడు రాములుయాదవ్, పశువైద్యసిబ్బంది ప్రశాంత్, గోపాలమిత్ర వెంకోజీ పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు

**వనపర్తి క్రైం, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** రాష్ట్ర ఔట్సోర్సింగ్ జేఏసీ పిలుపుమేరకు వనపర్తి కలెక్టరేట్ సమీకృత భవనంలో వివిధ డిపార్ట్మెంట్లలో, జిల్లాలోని వివిధ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, మంగళవారం కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు రెండు రోజులు నిరసన ఉంటుందన్నారు. చాలీచాలని వేతనంతో కుటుంబాలు గడవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జగద్వీర్ రెడ్డి, పరశురాముడు, భాస్కర్, వహీద్, శ్రీనివాసులు, పవన్ కుమార్, విజయ్ కుమార్, పవన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా కడుకుంట్ల రవికిరణ్ యాదవ్ నియామకం



**వనపర్తి క్రైం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** గాంధీ భవన్‌లో మంగళవారం వనపర్తి జిల్లాలోని అన్ని మండలాలకు అధ్యక్షురాల నియామకం చేపట్టారు. అందులో భాగంగానే వనపర్తి మండల అధ్యక్షుడు రవికిరణ్ యాదవ్ నియమించడం పై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, కాంగ్రెస్ రాష్ట్ర యువత అధికార ప్రతినిధి విష్ణువర్ధన్‌రెడ్డి, పాండుసాగర్, ఆవుల రమేష్, శివ యాదవ్, యుగంధర్‌రెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

## అన్నవాహికకు అరుదైన చికిత్స

**అన్నవాహికకు యశోదా ఆసుపత్రి మలక్‌పేటలో అరుదైన చికిత్స**



పద్మమ్మకు శస్త్రచికిత్స నిర్వహించిన డాక్టర్లు

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా, గద్వాల మండలం బస్వచెరువు చెందిన పద్మమ్మ 60 సంవత్సరాల వృద్ధురాలు గత పది సంవత్సరాలుగా ఆహారం తీసకోవడంలో చాలా ఇబ్బంది పడుతున్నారు. 6 నెలలుగా ఆమె ద్రవ పదర్థాలు తీసుకోవడంలో కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి చికిత్స కోసం వెళితే ఆమెకు ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తే అందులో అకలాసియా కార్డియా టైప్ వన్ అనే ఒక అరుదైన వ్యాధి ఉన్నదని గుర్తించడంతో డా. కిషన్ కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు ఆధ్వర్యంలో పోయెమ్ ఎండోస్కోపి చికిత్స ద్వారా ఆమెకు చికిత్స చేసి 24 గంటల తర్వాత ఆమెనోటి ద్వారా ఘన, ద్రవ పదార్థాలు తీసుకోవడం మొదలైంది. ఈ చికిత్స నిమిత్తం లక్ష 50 వేలు అయినట్లు పద్మమ్మ తెలిపారు. ఏదైనా జబ్బు ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయించుకుంటే ఎలాటి జబ్బు అయినా త్వరగా నయం అయ్యేందుకు, జీవితం సాఫీగా సాగుతుందని డా. కిషన్ అన్నారు.

## ఇంటింటి ప్రచారంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్



ప్రచారం నిర్వహిస్తున్న గొంగళ్ల రంజిత్‌కుమార్

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలో 23వ రోజు రాఘవేంద్ర కాలనీ నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో గద్వాల నియోజకవర్గం నుండి పోటీ చేస్తామని ఈ సందర్భంగా నడిగడ్డ ప్రజలు ఒకసారి అవకాశం ఇచ్చి గద్వాల కోటపైన బహుజన జెండాను ఎగరేయటానికి ప్రతి ఒక్కరు కృషిచేసి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

**అలంపూర్, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై ధూమపానం, మద్యపానం మంచిది కాదని విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలన్నారు. అలాగే చదువుపై శ్రద్ధ కలిగి ఉండాలని అనేక విషయాలు తెలియజేసిన కరుణసూరి ఛైర్‌పర్సన్, హెల్త్ ఆఫీసర్ షబ్బీర్, హెడ్ కానిస్టేబుల్ పాల్గొన్నారు. హెల్మెట్ లేకుండా, వాహనాలు నడపరాదని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు శామ్యుల్ పాల్గొన్నారు.



## పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి

● అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి

● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి.రవినాయక్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** ఈ సంవత్సరం జిల్లాలో నిర్వహించనున్న వివిధ ఉత్సవాలు, పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకునేందుకు అన్నివర్గాల వారు సహరించాలనిజ జిల్లా కలెక్టర్ రవినాయక్ కోరారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ కె. నరసింహతో కలిసి ఇల్లా అధికారులు , శాంతికమిటి సభ్యులతో సమావేశమై రానున్న గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్‌నబి, నవరాత్రి ఉత్సవాలు వంటి వాటిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో మంచి వాతావరణంలో పండగలు జరుపుకుంటున్నారని, గతంలో మాదిరిగానే ఈ సంవత్సరం సైతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ వంటివి నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా గణేష్ ఉత్సవాల సందర్భంగా ఆయా శాఖలు చేయాల్సిన పనులపై సంబంధిత శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలని, అదే విధంగా నిమజ్జనం రోజు చేయాల్సిన ఏర్పాట్లపై కమిటి సభ్యుల సూచనలతో పాటు, అందరు కలిసికట్టుగా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవచ్చని అన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా నిమజ్జనం రోజు రూట్ మ్యాప్‌తో సహా ఏరోజు ఎక్కడ నిమజ్జన చేసేది అన్ని మండపాల వారు వివరాలు సమర్పించాలని ఆయన కోరారు. జిల్లా ఎస్పీ కె. నరసింహ మాట్లాడుతూ జిల్లా ప్రశంతతకు మారుపేరని, జిల్లాలోని వారందరూ సోదరభావంతో పండగలను నిర్వహించుకోడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. గణేష్ ఉత్సవాలు మిలాద్ ఉన్‌బి ఒకేసారి వస్తున్నందున ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పండగలు చేసుకోవాలని, పోలీస్‌శాఖ తరపున శాంతి భద్రతల విషయంలో తాము ఎల్లప్పుడూ సహకరిస్తామని అన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా, అలాగే ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన గణేష్ ఉత్సవ కమిటి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పలువురు శాంతికమిటి సభ్యులు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఉత్సవాలు నిర్వహించినన్ని రోజులు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, పరిశుభ్రత, తాగునీటి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల ఇంఛార్జి అదనపు కలెక్టర్, డిఆర్‌డిఓ యాదయ్య, డిఆర్‌ఓ కె. రవికుమార్, గణేష్ ఉత్సవ కమిటి కార్యదర్శి బాలయ్య, గురుదాస్, విశ్వహిందూ పరిషత్ నుండి విఘ్నేష్‌కాంత్, లోకయ్యగౌడ్, మాల్యాద్రిరెడ్డి, బురుజు రాజేందర్‌రెడ్డి, మీర్జా కుద్దూస్‌బేగ్, మహ్మద్‌సాదిక్ హుస్సేన్ హాజరయ్యారు.

**ఓటర్ జాబితా సవరణలు సకాలంలో స్పందించాలి:** ఓటరు జాబితా సవరణలో భాగంగా వచ్చిన ఫారం 6,7,8 వంటి వాటిని సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ అన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా 18,19 సంవత్సరాల వారి ఓటరు నమోదు పెంచే విషయమై అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి జాబితాలు పరిశీలించాలని అన్నారు. గతంలో జరిగిన ఎన్నికల ఓటరు జాబితాల ఆధారంగా మహిళా ఓటర్లు, పురుష ఓటర్లు, మహిళా ఓటర్లు అత్యల్పంగా ఉన్న పోలింగ్ కేంద్రాలు ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలు ప్రస్తుత ఓటరు జాబితాలలో బేరీజు వేసుకుని ఎక్కడైనా ఆయా కేటగిరిలలో తక్కువ ఓటర్లు ఉన్నట్లయితే అందుకు గల కారణాలను విశ్లేషించాలని చెప్పారు. ఓటరు జాబితా సవరణ, ఎన్నికల అంశంపై మంగళవారం ఆయన తనక్యాంపు కార్యాలయం నుండి ఈ ఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**వసతి గృహాల్లో 100 శాతం దోమల రహితాంగా ఉండేలా చూడాలి : జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి**



వసతి గృహంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలిస్తున్న దృశ్యం

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** ప్రభుత్వ వసతి గృహాలలో 100శాతం దోమల రహితాంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాలు ఎ,బి, బాలుర కళాశాల వసతి గృహాల్లో కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ కుమారి రాచాల రశ్మిత రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించి విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐఎఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ బిసి వసతి గృహాలలో విద్యార్థులకు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని అన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా వచ్చే వ్యాధులను అరికట్టేందుకు విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే విద్యార్థులు భోజనానికి మెందు మల విసర్జన తర్వత చేతులు సబ్బుతో శుభ్రంగా కడుకోవాలని సూచించారు. వసతి గృహ ఆవరణ పరిసరాలు ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని సంక్షేమ అధికారులకు సూచించారు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగు మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు అవసరమైన తగు చర్యలు తీసుకుంటూ, వసతి గృహాలలో 100 శాతం దోమల రహితాంగా ఉండేవిధంగా వసతి గృహ సంక్షేమ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమఅధికారులుఎస్. ఆంజనేయులు, ఎస్ రమేష్ గౌడ్, వసతి గృహసిబ్బంది, మెడికల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు ఆంజనేయులు

**వనపర్తి క్రైం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పుట్టాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్కు రూ.10 లక్షలు, హెల్పర్ కు రూ.5 లక్షలు ఇవ్వాలని, చివరి జీవితంలో సగం పెన్షన్ వేధింపులు ఆపాలన్నారు. ప్రభుత్వం నిరంకుశంగా అంగన్వాడీ సెంటర్స్ తాళాలు ఈ ఎం. రాజు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శారద, జిల్లా కార్యదర్శి బి. నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి. కవిత, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మయూరి, రమాదేవి, సునీత, రాధ, సుమతి , నాగేంద్రమ్మ, భాగ్యలక్ష్మి, అరుణ, జ్యోతి, విజ్జులత, విజయభారతి, అలివేల, ఆశ్వరమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జమ్ములమ్మ కళ్యాణ మహోత్సవం

● ఇలవేల్పు జమ్ములమ్మ అమ్మవారి ఆశీస్సులతో నడిగడ్డ సస్యశ్యామలం కావాలి ● కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్ జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత



పూజలు నిర్వహిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ దంపతులు

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** నడిగడ్డ ఇలవేల్పు జమ్ములమ్మ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్ జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య దంపతులు హాజరై ముందుగా అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, కళ్యాణమహోత్సవంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సరిత మాట్లాడుతూ జమ్ములమ్మఅమ్మవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని, అమ్మవారి ఆశీస్సులతో నడిగడ్డ ప్రజల తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి చేసుకుని సస్యశ్యామలంగా మార్చుకుందామన్నారు. వీరివెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కొండపల్లి రాఘవేంద్రరెడ్డి, అనంతపురం రాములు ఉన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు



ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షిటీం పోలీసు అధికారులు

**వనపర్తి క్రైం, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా ఘనపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబివి)ఇంగ్లీష్, తెలుగు కళాశాలలో షి టీమ్ ఇంచార్జ్ వనపర్తి జిల్లా డబ్లుఎస్ఐ. ఇందిర ఆధ్వర్యంలో షిటీమ్ పోలీసులు విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాల మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఎస్సై విద్యార్థులు కళాశాలలో ర్యాగింగ్ పాల్పడితే చట్ట ప్రకారం కఠిన తీసుకుంటామని హెచ్చరించారు. స్కూల్లో, కాలేజీలలో, బస్టాప్‌లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లు అయితే వెంటనే జిల్లా షీటీం పోలీస్ హెల్ప్‌లైన్ నెంబర్ 6303923211 లేదాడయల్ 100 కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే అమ్మాయిలని ఎవరైనా వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే షిటీం పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అని సూచించారు. ఏటువంటి విషయాలు ఉన్న తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినిలు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైంది చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుంది. సమయాన్ని వృధా చేయకుండా చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదువు పై శ్రద్ధ కనబరచాలి. విద్యార్థులు పాజిటివ్ ఆలోచనతో జీవితంపై ఉన్నతమైన లక్ష్యం ఏర్పరచుకుని ఏదైనా ఉద్యోగం సాధిస్తామని టార్గెట్ పెట్టుకొని చదివి ఉద్యోగం సాధించి మీ తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు. మిమ్మల్ని చదివించడానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకుని చదువుపై శ్రద్ధవహించాలని ఉన్నత లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని జీవితాలను మార్చుకోవాలని ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లలిత, ప్రశాంతి లెక్చరర్స్, విద్యార్థినిలు, షిటీం పోలీసులు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కాని స్టేబుల్ కృష్ణ పాల్గొన్నారు.

## వైభవంగా నీలకంఠ స్వామి పల్లకీసేవ

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** శ్రావణ మాసం ముగింపు సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆలయాలు సందడిగా మారాయి. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వీరన్నపేటలోని శ్రీశ్రీశ్రీ నీలకంఠ స్వామి పల్లకీసేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి యేటా పల్లకీసేవకు ఉమ్మడి జిల్లా నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారని నిర్వాహకులు చెబుతున్నారు. స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. పట్టణంలో భక్తుల కోలాటాలు, ఊరేగింపు నడుమ పల్లకీ సేవ వైభవంగా సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కళాకారులు, భజనపరుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## సామరస్యంగా పండుగలు జరుపుకోవాలి

- భూత్పూర్ పోలీస్ సిఐ రామకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న పీస్ కమిటీ సభ్యుడు మురళిధర్‌గౌడ్

**భూత్పూర్, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** వారంలో జరిగే వినాయకచవితి, పక్షం రోజుల్లో జరిగే మిలాద్-ఉన్-నబీ పండుగలను సాంప్రదాయ బద్ధంగా, సామరస్యంగా హిందూ, ముస్లింలు జరుపుకోవాలని భూత్పూర్ పోలీస్ సిఐ రామకృష్ణ పీస్ కమిటీ సభ్యుల్ని కోరారు. వినాయక చవితి, మిలాద్-ఉన్-నబీ పండుగల సందర్భంగా భూత్పూర్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటైన పీస్ కమిటీ సమావేశంలో సిఐ రామకృష్ణ మాట్లాడుతూ పండుగలు శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని, ఎలాంటి అల్లర్లకు తావివ్వకుండా జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీస్ కమిటీ సభ్యుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి మురళిధర్‌గౌడ్ మాట్లాడుతూ పండుగలు శాంతియుత వాతావరణంలో జరపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసులుతో పాటు పలు పార్టీల నాయకులు గడ్డం ప్రేమ్, గడ్డం ఎల్లప్ప, బోరింగ్ నర్సింహులు, గడ్డం యాదయ్యతో పాటు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెబాటలో అంగన్‌వాడీ కార్యకర్తలు



ఉప్పునుంతల మండలంలో మూతపడిన అంగన్‌వాడీ కేంద్రాలు

**ఉప్పునుంతల, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలంటూ అంగన్‌వాడి కార్యకర్తలు సమ్మెబాటలో నిలిచారు. దీంతో గత రెండు రోజులుగా మండలంలోని అంగన్ వాడి కేంద్రాలు మూతపడ్డాయి. అంగన్‌వాడి కేంద్రాలలో చిన్నపిల్లలకు సంరక్షణ చేయడంతోపాటు పోషక పదార్థాలు అందించడంలో కీలకపాత్ర పోషించిన తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సత్వరమే వేతనాలు పెంచాలని పలు డిమాండ్లతో అంగన్‌వాడి కార్యకర్తలు ఆందోళనబాటలో పనిచేస్తుండగా కేంద్రాలు మూతపడడంతో బాలింతలు, గర్భిణిలకు అంగన్‌వాడి కేంద్రాల నుంచి అందే పోషక పదార్థాలు నిలిచిపోయాయి.

## ఉధృతంగా ప్రవహిస్తున్న దుందుభి



మొలగర వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు

**ఉప్పునుంతల, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** మండలంలోని మొలగర వద్ద దుందుభి వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఇటీవల దుందుభి వాగు ఎగువ ప్రాంతంలో భారీ వర్షం కురవడంతో దుందుభి వాగు మొలగర సమీపంలో ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇటీవల ఆర్‌అండ్‌బి శాఖవారి ఆధ్వర్యంలో మొలగర, ఉల్పర మధ్య కాజ్‌వే నిర్మాణం ఏర్పాటు చేసినప్పటికి వర్షపునీరు కాజ్‌వే మీద నుంచివరద రావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో అచ్చంపేట, కల్వకుర్తి మార్గాల గుండా వెళ్తున్న ఆర్టీసి బస్సులు నిలిపివేశారు. దీంతో సుదూర ప్రాంతాలకు వెళ్లి ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను సత్వరమే ప్రారంభించాలని అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## ఆత్మగౌరవ సభకు బయలుదేరిన నాయిబ్రాహ్మణులు



హైదరాబాద్ బయలుదేరుతున్న నాయి బ్రాహ్మణులు

**కోయిల్‌కొండ, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** మండలంలోని నాయిబ్రాహ్మణులు హైదరాబాద్‌లో రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న ఆత్మగౌరవ సభకు మంగళవారం నాయి బ్రాహ్మణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు ఎం. కృష్ణయ్య మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులంతా ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆత్మగౌరవ సభలో మాట్లాడడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో నాయిబ్రాహ్మణులు ఎలా ముందుకు వెళ్లాలో కార్యాచరణను ఆత్మగౌరవ సభలో ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శిగంగాధర్, నాయకులు శ్రీనివాస్, పాండు, రాఘవేందర్, శివకుమార్, భూషణ్, అంకెళ్ళ శ్రీనివాసులు, అశోక్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన తూడి మేఘారెడ్డి



ఆర్థిక సహాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**వనపర్తి క్రైం, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం గట్ల కానాపురం గ్రామంలో గొల్ల నందిపేట దాసు మృతి చెందాడు. విషయాన్ని స్థానిక ఎంపిటిసి దామోదర్, మాజీ సర్పంచ్ వెంకటేష్‌ల ద్వారా సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ తూడి మెగా రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. దహన సంస్కారాలు నిమిత్తం రూ.5000 స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురు మూర్తి, మహేష్, శేఖర్, చుక్క దామోదర్, నందిపేట రాములు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి దళితునికి దళిత బంధు ఇవ్వాలి

కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి డి మురళి

**వీపనగండ్ల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి డి మురళి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి దళిత బంధు పథకం తీసుకువచ్చిందని, మండలంలో కొందరికి మాత్రమే దళిత బంధు పథకాన్ని అమలు చేశారని, మండలంలోని ఆర్థికంగా వెనుకబడిన అర్హులైన ప్రతి ఒక్క దళిత కుటుంబానికి దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా దళితుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అన్ని సంక్షేమ పథకాలను అమలు చేసి దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# ముక్కిడిగుండంలో గడప గడపకు కాంగ్రెస్

## పోడు రైతుల పట్టాల విషయంలో కూడా పక్షపాతం చూపడం బాధాకరం : మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు



గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో మాజీ మంత్రి జూపల్లి

**కొల్లాపూర్, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** మండల పరధిలోని ముక్కిడిగుండం గ్రామంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ నల్లమల గ్రామాలకు ప్రయోజనం చేకూర్చే ఎన్నో సమస్యలను తన కాలంలో పరిష్కరించినట్లు చెబుతూ నార్లాపూర్ పెద్దవాగు హై లెవల్ బ్రిడ్జి కోసం తన హయాంలోనే ఆరుకోట్ల రూపాయలతో బ్రిడ్జిని మంజూరు చేయించడం జరిగిందని, నేటి పాలకుల రాజకీయ దురుద్దేశాలో నిర్లక్ష్య వైఖరి కనిపిస్తుందని అన్నారు. నాలుగు సంవత్సరాల క్రితం జిల్దార్ తిప్పకు కెఎల్ఐ ప్రాజెక్టు నుంచి లింక్ కెనాల్ కోసం 16 కోట్ల రూపాయలతో మంజూరు చేయించడం జరిగిందని, 2019 సంవత్సరంలో వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ద్వారా శంకుస్థాపన చేయడం జరిగిందని కానీ ప్రస్తుత ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం మూలంగా ఆ పనులు నేటికి ప్రారంభం కాలేదని జూపల్లి గుర్తు చేశారు. పోడు రైతుల పట్టాల విషయంలో కూడా పక్షపాతం చూపడం బాధాకరమని రాజకీయ పక్షపాతం చూపకుండా అందరికి పట్టాలు ఇవ్వవలసి ఉందని ఇది ప్రజల హక్కని జూపల్లి హితవు పలికారు. ప్రజలకు అందాల్సిన సంక్షమ పథకాలకు, రాజకీయ చేరికలు కండువా కప్పుకోవడాలు లాంటి రాజకీయ బెదిరింపులు సరికాదని, సంక్షేమ పథకాలు ప్రజల హక్కు అని అవి ఎవరి వంటి ఆస్తులు కావని జూపల్లి విమర్శించారు. కార్య క్రమంలో జూపల్లి వెంట మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



పార్టీలోకి కార్యకర్తలను ఆహ్వానించిన జూపల్లి

## అంగన్‌వాడీ టీచర్ల నిరవధిక సమ్మె



సమ్మె నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

**మూసాపేట, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడి ఉద్యోగులు, టీచర్లు, హెల్పర్లు పెద్ద ఎత్తున మూసాపేట తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేపట్టారు. మండలంలోని అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు అందరు తరలివచ్చి సమ్మెలో పాల్గొన్నారు. సమ్మెనుద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, సిఐటియు నాయకులు గోపాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, గ్రాట్యుటీ ప్రకటించాలని, ఉద్యోగికి నెలకు రూ. 26 వేల వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని రకాల సుదపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ల యూనియన్ అధ్యక్షులు పద్మ, అంగన్‌వాడి టీచర్స్ ప్రమీల, కృష్ణవేణి, లక్ష్మి, చిన్నమ్మ, ఉమాదేవి, అంజలి, రామాంజమ్మ, అమ్ములు, ముసలమ్మ, శాంతమ్మ, సుశీల పాల్గొన్నారు.

## ఘనంగా నీలకంఠ స్వామి పల్లకీసేవ



**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** శ్రావణ మాసం ముగింపు సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆలయాలు సందడిగా మారాయి. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వీరన్నపేటలోని శ్రీశ్రీశ్రీ నీలకంఠ స్వామి పల్లకీసేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి యేటా పల్లకీసేవకు ఉమ్మడి జిల్లా నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలి వస్తారని నిర్వాహకులు చెబుతున్నారు. స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. పట్టణంలో భక్తుల కోలాటాలు, ఊరేగింపు నడుమ పల్లకీ సేవ వైభవంగా సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కళాకారులు, భజనపరుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## ఉత్తమ గ్రామ పంచాయతీగా చక్రాపూర్ ఎంపిక

### జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సర్పంచ్ శైలజా ప్రకాష్‌రెడ్డి



సర్పంచ్ శైలజా ప్రకాష్‌రెడ్డికి ప్రశంసా పత్రం అందజేస్తున్న కలెక్టర్

**మూసాపేట, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగా ఉత్తమ పనితీరు కనబరిచినందుకు మూసాపేట మండలం నుంచి చక్రాపూర్ గ్రామం ఎంపిక కాబడింది. ఇందులో భాగంగా బహిరంగ మలవిసర్జను వెళ్లకపోవడం 100 శాతం టాయిలెట్స్ ఏర్పాటు చేసుకోవడం, ఇంకుడు గుంతల ఏర్పాటు, తడి, పొడిచెత్త వేరుచేసి గ్రామ పంచాయతీ ట్రాక్టర్లులో వేయడం ప్లాస్టిక్ వాడకం తగ్గించడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగా చక్రాపూర్ గ్రామం ఉత్తమ పంచాయతీ ఎంపిక ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ రవినాయక్ చేతుల మీదుగా సర్పంచ్ శైలజాప్రకాష్‌రెడ్డి అవార్డు తీసుకున్నారు. అనంతరం కలెక్టర్ రవినాయక్ సర్పంచ్, శైలజప్రకాష్‌రెడ్డిని శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ యాదయ్య, ఎంపిడిఓ స్వరూప, ఎంపిఓ పంచాయతీ కార్యదర్శి కార్తీక్ పాల్గొన్నారు.

## మెడిసిన్ విద్యార్థికి సన్మానం



మెడిసిన్ సీటు సాధించిన విద్యార్థినిని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**ఇటిక్యాల, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా గ్రామ పంచాయతీకి చెందిన దాసన్న కుమారుడు సందీప్‌కు వారం రోజుల క్రితం ఎంబిబిఎస్ మొదటి సంవత్సరంలో అరుంధతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీలో సీటు సాధించారు. అందులో మంగళవారం సాయంత్రం అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞలు కలిసి మెడిసిన్‌లో సీటు సాధించిన విద్యార్థి సందీప్‌ను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా బాగా ఉన్నత చదువులు చదువుకొని పేద ప్రజలకు వైద్య సేవలు అందించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ తండ్రి దాసన్నను అభినందించారు. వీరివెంట కాంగ్రెస్ నాయకులు ఎర్రవల్లి సర్పంచ్ రవి, వెంకటేష్ యాదవ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎర్రవల్లి కొత్త మండల సాధన కమిటీ నాయకులు

**ఇటిక్యాల, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామ పంచాయతీని తెలంగాణ ప్రభుత్వం కొత్తమండలంగా ప్రకటిస్తూ ఇటీవలే ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా గతంలో ఇటిక్యాల తహసిల్దార్‌గా పనిచేసి ఆర్డీఓగా పదోన్నతి పొందిన సుబ్రహ్మణ్యంతో కలిసి మంగళవారం ఎర్రవల్లి మండల సాధన కమిటి నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వల్లూరు క్రాంతిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల సాధన కమిటి నాయకులు కలెక్టర్‌తో మాట్లాడుతూ మండలం ఏర్పాటుతో ప్రభుత్వ కార్యాలయాలకు కావలసిన భవనాలు 5 చోట్ల అనుకూలంగా ఉన్నాయని, ఈ భవనాలు ప్రజలకు సౌక ర్యంగా ఉన్నాయని వివరిస్తూ ఆ భవనాలను పరిశీలించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతిని వారు కోరారు. ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే ఎర్రవల్లి కొత్త మండల కార్యాలయాల ఏర్పాటుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ వారికి వివరించినట్లు సాధన కమిటి నాయకులు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలోకొత్త ఎర్రవల్లి మండల సాధన కమిటి నాయకులు రాగన్న, రామన్న, జమ్మన్న, సుధాకర్‌రెడ్డి, ఆంజనేయులు, రాథోడ్, లాల్‌భాషా పాల్గొన్నారు.



## ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ కార్యాలయాలు

### జడ్పీ ఛైర్‌పర్సన్ వనజమ్మ, ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** జిల్లాలో ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్ ఉప కార్యనిర్వాహక అభియంత కార్యాలయం విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్, నారాయణపేట సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాల్లో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసిందని ఇందులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్ ఉప కార్యనిర్వాహక అభియంత కార్యాలయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యాలయం ఏర్పాటు వల్ల ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ వనజమ్మ, ఈఈ రషీద్, డిప్యూటీఈఈ బెనహర్, బాబురావు, విజయ్‌భాస్కర్, నర్సింగ్‌రావు, జడ్పీటిసి అంజలి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## తెలంగాణ 75వ రైతాంగ పోరాట వారోత్సవం

**కొల్లాపూర్, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నేటికి 75 వసంతాల వారోత్సవాల సందర్భంగా కొల్లాపూర్‌లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాలనరసింహ పాల్గొని సిఆర్ శర్మ చిత్రపటానికి పూలమాల వేసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర గురించి మాట్లాడుతూ నాడు కమ్యూనిస్టుల పోరాటం వల్లనే తెలంగాణకు విముక్తి కలిగిందని, ఆ పోరాటంలో కమ్యూనిస్టులు తప్ప ఏ ఒక్కరు పాల్గొనలేదని ఆయన మాట్లాడారు. ఎంతో చరిత్ర కలిగిన సైదా రైతాంగ పోరాటాన్ని చరిత్రనే నేడు కొన్ని మతోన్మాద శక్తులు హిందూ, ముస్లింల మధ్య కొట్లాటగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని తెలిపారు. ఎలాంటి చరిత్ర లేని వారు ఇతరుల పోరాట త్యాగాలను తమ చరిత్రగా చెప్పుకుంటూ పబ్బం గడపడం సిగ్గుచేటని ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. కార్య క్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ఎండి ఫయాజ్, జిల్లా కార్యవర్గ సభ్య రాలు ఆర్ ఇందిరా, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బండిలక్ష్మిపతి, తుమ్మల శివుడు, జి. కురుమయ్య, కిరణ్‌కుమార్, ఎండి యూసుఫ్, డి. వెంకటస్వామి, కె. సురేష్, శివకృష్ణ, చందు పాల్గొన్నారు.



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## కెసిఆర్ ప్రభుత్వం వస్తేనే సంక్షేమ పథకాలు అమలు

**ప్రతిపక్షాల హామీలు డమ్మీలే..**

**కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఈ సంక్షేమ పథకాలు ఉన్నాయా..?**

**గడప గడపకు సంక్షేమ పథకం అందించాం: ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి**

**చిన్నచింతకుంట సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** మరల కెసిఆర్ ప్రభుత్వం వస్తేనే ఈ సంక్షేమ పథకాలు అమలవుతాయని స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉమ్మడి మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్ష రూపాయల సహాయం అందిస్తూ వారి కుటుంబానికి పెద్దదిక్కుగా కెసిఆర్ ఉన్నారని అలాంటి కెసిఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం రాష్ట్రంలోని ప్రతి గడపకు అందిందన్నారు. ఉమ్మడి రాష్ట్ర పాలనను తెలంగాణ ఏర్పడ్డాక కెసిఆర్ పాలనను బేరీజు వేసుకుని చూడాలని ఆయన ప్రజలను కోరారు. ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తున్న ఉచితాలు డమ్మీలని అవి అమలు కాని పథకాలని వాటిని నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలవుతున్నాయా ఒక్కసారి వెళ్లి చూద్దామా అంటూ ప్రజల్ని కోరారు. మహిళా, రైతు సంక్షేమ పథకాలతో పాటు అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కెసిఆర్ ప్రభుత్వం పని చేస్తుందని అలాంటి ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రం ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని అందుకే దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా, నంబర్ వన్ సీఎంగా నిలిచిందన్నారు. పేదల బాగు కోసమే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ ప్రభుత్వంలో గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నాయన్నారు. వరద నీటిని ఒడిసి పట్టేందుకే చెక్‌డ్యాం నిర్మాణాలు చేపట్టి బీడు పొలాలను సాగులోకి తెచ్చామన్నారు. అనంతరం120 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. గ్రామంలోని సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం అందించిన ఉచిత చేప పిల్లలను అప్పంపల్లి చెరువులో వదిలారు. దాసరపల్లిలో హైమాక్స్ దీపాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటిసి వట్టెం రాజేశ్వరిరాము, సర్పంచ్ సువర్ణ అశోక్‌రెడ్డి, ఎంపిటిసి మనోహర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మన్యంగౌడ్, జిల్లా సభ్యులు కరుణాకర్‌రెడ్డి, విండో ఛైర్మన్లు సురేందర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, దేవస్థాన ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ వైస్ ఛైర్మన్ దశరథరెడ్డి, తహసిల్దార్‌లు కృష్ణయ్య, ఎల్లయ్య, పార్టీ మండల అధ్యక్షులు కోటరాము, యూత్ మండలఅధ్యక్షులులంకాల రాఘవేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, కురువ శ్రీనివాసులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

## శ్రీకాళహస్తి బియ్యంపై విచారణ



నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం శ్రీకురుమూర్తి దేవస్థానం సమీపంలో గల శ్రీ కురుమూర్తి స్వామి రైస్‌మిల్లు వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాళహస్తి నుంచి లారీలో 620 బియ్యం బస్తాలు వచ్చాయి. వీటిపై స్థానికులు స్థానిక తహసిల్దార్ కృష్ణయ్య, ఎస్సై ఆర్. శేఖర్‌కు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఇద్దరు కానిస్టేబుల్స్‌ను తహసిల్దార్ పంపించినట్లు తెలిపారు. లారీలో బియ్యాన్ని పరిశీలించిన అనంతరం ఎస్సైకి సమాచారం అందించారు. ఎస్సైకి వచ్చిన సమాచారాన్ని తహసిల్దార్‌కు వివరించగా తహసిల్దార్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం లారీలో బియ్యాన్ని పరిశీలిస్తామని సమాచారం ఇవ్వడం జరిగిందని తహసిల్దార్ తెలిపారు. సోమవారం తహసిల్దార్, ఆర్ఐ తిరుపతయ్య రైస్ మిల్లు వద్దకు వెళ్లి లారీలోని బియ్యాన్ని పరిశీలించగా 620 బస్తాల నుంచి 420 బస్తాలు మిల్లు యజమాని ఆదేశంతో బస్తాలు దింపినట్లు కూలీలు తెలిపారు. 200 బస్తాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వచ్చేంత వరకు లారీలోని బియ్యాన్ని తీయవద్దని లారీ డ్రైవర్‌కి తెలిపినట్లు అధికారులు తెలిపారు. బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వచ్చి లారీలోని బియ్యాన్ని పరిశీలించిన తర్వాత పూర్తి సమాచారం రానుంది.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా జితెందర్‌రెడ్డి



**గండీడ్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా జితెందర్‌రెడ్డి నియమితులయ్యారు. మంగళవారం గండీడ్ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పరిగి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జితెందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నూతనంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నుకున్న జితెందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ మండలంలోని ప్రతి కార్యకర్తలను సమన్వయపరచుకుంటూ పార్టీ పటిష్టత కొరకు కృషి చేసి, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు జితెందర్‌రెడ్డికి సూచించారు. ఈ సందర్భంగా జితెందర్‌రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా బాధ్యతలు అప్పజెప్పిన మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను సమన్వయం చేస్తూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితెందర్‌రెడ్డి, నరసింహారావు, సర్పంచ్‌లు పుల్లారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసి బాలయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ బాలస్వామి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు హరిందర్‌రావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న, ఎస్టీసెల్ అధ్యక్షులు కొట్యానాయక్, మన్యపురెడ్డి, రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి పనులు వెంటనే పూర్తి చేయాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష




మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులు వెంటనే పూర్తి చేయాలి అని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మన ఊరు మనబడి హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు. ఎఎఫ్‌టిఓలు జనరేట్ చేయాలని ఎఫ్‌టిఓలు ఎంటర్ చేయనందున కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్త్ సబ్ సెంటర్‌లో పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, పంచాయతీరాజ్ ఈఈ రషీద్, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బికెఆర్ ఫౌండేషన్ అధినేత, సహచరులు



**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు12 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున బికెఆర్ ఫౌండేషన్ అధినేత గవినోళ్ల బాలకృష్ణారెడ్డి సహచరులతో కలిసి హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రేవంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని ఖచ్చితంగా గెలిపించుకోవడం కొరకు అందరు కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, గోపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, గడ్డంపల్లి హనుమంతు, సూర్యనారాయణగుప్త, మాజీ సర్పంచ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ బాబురెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ రవికుమార్ యాదవ్, విట్టల్ సర్పంచ్ రాజు, ఉపసర్పంచ్ కేశవరెడ్డి, రామ్‌రెడ్డి, మామిళ్ళ ఆంజనేయులు, కృష్ణారెడ్డి పార్టీలో చేరారు.

## చట్టానికి ఎవరు కారు చుట్టాలు..

### చట్టం తన పని తాను చేస్తుంది: బిఆర్ఎస్ నాయకులు కెటి తిరుపతయ్య



**లింగాల, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** సమాజంలో ఎవరైనా చట్టనికి చుట్టాలు కాదని, చట్టం తన పని తాను చేస్తుందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కెటి తిరుపతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ముందు నిర్వహించిన ధర్నాలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ తన స్థాయికి మించి బిడ్డా నీ అంతుచూస్తా ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై లేనిపోని ఆరోపణలు చేసి మాట్లాడితే సహించేదిలేదని హోదాను గౌరవించి మాట్లాడడం నేర్చుకోవాలన్నారు. ఎవరైనా సరే విలువలతో కూడిన రాజకీయాలు చేయాలి గాని, దిగజారుడు మాట్లాడే విధానం మానుకోవాలన్నారు. ప్రభుత్వం మాదే అయినప్పటికి ఏనాడు పోలీస్ అధికారులకు ఎదురు తిరుగలేదని అన్నారు. ఎమ్మెల్యే చెబితేనే శ్రీనివాస్‌రాథోడ్, మరో 5 మందిపై రౌడీషీటర్ చేయించారని నిజంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. గిరిజనుడైన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డా. వి. శ్రీనివాస్ రాథోడ్ రాజకీయంగా ఎదగడాన్ని తాము స్వాగతిస్తున్నామనిఅన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డా. వంశీకృష్ణరాజకీయంగాఉనికి కోల్పోతామనే భయంతోనే ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై అనవసరమైన విమర్శలు, ఆరోపణలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి మండల ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటారని ఎన్నిఅసత్య ప్రచారాలు చేసినాప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, సింగిల్ విండో ఛైర్మన్ ఆనంద్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ వెంకటగిరి, మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రానోజీ, డైరెక్టర్‌లు శంకర్‌నాయక్, నర్సింహ్మా, ఎల్లేష్, ధారారంశ్రీనివాసులు, మల్లేష్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాను తయారు చేయాలి

### నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** మంగళవారం మక్తల్ ఈఆర్ఓ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు నమోదు దరఖాస్తులను పరిశీలించారు. కొత్తగా కొన్ని ఓటర్లు నమోదు అయ్యాయని తెలుసుకున్నారు. ఇంకా మార్పులు, చేర్పులు ఉన్న వాటిని పరిశీలించి పూర్తిస్థాయిలో నివేదిక పంపాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.

